## ప్రతి కార్యకర్త బీఆర్ఎస్ అభ్యర్థే



కన్మనూరులో ప్రచారం చేస్తున్న సింగిరెడ్డి వాసంతి

మూసాపేట(అడ్డాకుల), నవంబర్ 2 : ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటున్నామని, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను ఒక అభ్యర్థిగానే భావించాలని తెలంగాణ వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి సతీమణి సింగిరెడ్డి వాసంతి అన్నారు. గురువారం వనపర్తి నియోజకవర్గం అడ్డాకుల మండలంలోని కన్మనూరులో సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డికి మద్దతుగా ఆమె ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం మంత్రి నిరంజన్‌రెడ్డి కృషిచేస్తున్నట్లు, నిరంజన్‌రెడ్డి గెలుపునకు ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. ప్రజలు కూడా బీఆర్ఎస్‌కు మద్దతూ తెలిపి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## నామినేషన్లకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

దేవరకద్ర, నవంబర్ 2 : అసెంబ్లీ ఎన్నికలకు శుక్రవారం నుంచి నామినేషన్ల పర్వం ప్రారంభం కానున్న సందర్భంగా కార్యాలయంలో అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని కలెక్టర్ రవినాయక్ సూచించారు. గురువారం దేవరకద్ర తాసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన దేవరకద్ర అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కార్యాలయాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలో నామినేషన్ స్వీకరణకు చేసిన ఏర్పాట్లను, నామినేషన్ ఫారాలు, అభ్యర్థులు తప్పనిసరిగా సమర్పించాల్సిన ధ్రువపత్రాలు, ఎన్నికల నిబంధనల ప్రకారం రిటర్నింగ్ అధికారి పాటించావల్సిన నియమ, నిబంధనలు, హెల్ప్ డెస్క్, ఆన్‌లైన్ నామినేషన్ల స్వీకరణ వివరాలు తదితర అంశాలపై రిటర్నింగ్ అధికారి, స్పెషల్ కలెక్టర్ నటరాజ్ ద్వారా అడిగి తెలుసుకున్నారు. అభ్యర్థులు నామినేషన్లు సమర్పించే సమయంలో వారికి ఏదైనా సందేహాలు తలెత్తితే వాటిని నివృత్తి చేయడంతోపాటు, ఎలాంటి పొరపాట్లు లేకుండా నామినేషన్లు సమర్పించే విధంగా సిబ్బంది చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఆర్‌వో గదితోపాటు హెల్ప్‌డెస్క్, సమావేశం గది, రికార్డులను కలెక్టర్ తానిఖీ చేశారు. కార్యక్రమంలో రిటర్నింగ్ అధికారి, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, అధికారులు రవీంద్రనాథ్, బ్రహ్మంగౌడ్, జగన్మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

## కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలి

మూసాపేట(చిన్నచింతకుంట), నవంబర్ 2 : కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలను విజయంతం చేయాలని కలెక్టర్ రవినాయక్ సూచించారు. గురువారం కలెక్టర్ అమ్మాపూర్ గ్రామ శివారులో కురుమూర్తి స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, అధికారులు కలెక్టర్ పూర్వకుంభంతో ఘన స్వాగతం పలికారు. స్వామి వారికి కలెక్టర్ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఆయా శాఖల అధికారులతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 14 నుంచి 29వ తేదీ వరకు నిర్వహించనున్న కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలను విజయవంతం నిర్వహించేందుకు అన్నీ శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఉత్సవాలను విజయవంతం చేయడానికి ఇది వరకే జిల్లా స్థాయిలో సమావేశం నిర్వహించి ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఆ కమిటీలకు కేటాయించిన తూచా తప్పకుండా విధులు నిర్వహించాలన్నారు. ఉత్సవాల్లో ఇంటిగ్రేటేడ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని, అందులో 24 గంటలు పనిచేసే విధంగా సిబ్బందిని కేటాయించాలని చెప్పారు. పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని సంబంధిత అధికారుల ఆదేశించారు. ఆరోగ్య కేంద్రంతో పాటు, అంబులెన్స్ ఏర్పాటు చేసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కృష్ణ సూచించారు. అన్నీ ప్రాంతాల నుంచి బస్సులను నడపాలని ఆర్టీసీ ఆర్ఎం శ్రీదేవికి ఆదేశించారు. ఉత్సవాలు ముగిసే వరకు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేయాలని జిల్లా పోలీస్‌శాఖకు ఆదేశిం చారు. బ్రహ్మోత్సవాల్లో మద్యం అమ్మకాలను అరికట్టెందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని ఎక్సైజ్ శాఖకు ఆదేశించారు. కార్యక్రమం లో అదనపు ఎస్పీ రాములు, స్థానిక సంస్థల ఇన్‌చార్జి అదనపు కలెకర్ యాదయ్య, ఆలయ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, మిషన్ భగీరథ మహబూబ్‌నగర్, వనపర్తి ఎస్‌ఈలు వెంకటరమణ, జగన్‌మోహన్, ఈఈలు పుల్లారెడ్డి, మెఘారెడ్డి, డీపీవో వెంకటేశ్వర్లు, పంచాయతీరాజ్ నరేందర్‌రెడ్డి, స్పెషల్ ఆఫీసర్ డీవైఎస్‌వో శ్రీనివాస్, ఎక్సైజ్ సీఐ వీరారెడ్డి, ఆర్డీవో అనీల్‌కుమార్, తాసీల్దార్ కృష్ణయ్య, ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, మండల అధికారులు, సిబ్బంది, ఆలయ పాలక మండలి సభ్యులు, పాల్గొన్నారు.

# అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరిక

- ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి
- బీఆర్ఎస్ పార్టీలో చేరిన

తుంకినీపూర్ గ్రామస్తులు

దేవరకద్ర, నవంబర్ 2 : రాష్ట్రంలో సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధిని చూసి నియోజకవర్గంలోని ప్రతి గ్రామం నుంచి వివిధ పార్టీల నుంచి బీఅర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని వెంకటాయపల్లిలో ఎమ్మెల్యే ఆల ఎన్నికల ప్రచారన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మండలంలోని దేవరకద్ర, జీన్గురాల, వెంకటాయపల్లి, గద్దెగూడెం గ్రామాలకు చెందిన బీజేపీ తదితర పార్టీల కార్యకర్తలు ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ సహకరంతో నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ఆంజనేయులు, ఎంపీపీ రమాదేవి, జెడ్పీటీసీ అన్నపూర్ణ, వైస్ఎంపీపీ సుజాత, ముడా డైరెక్టర్ కర్ణంరాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ విజయవెంకటేశ్, ఎంపీటీసీ తిరుపతయ్య, సహకర సంఘం అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి, మండలాధ్యక్షుడు జెట్టి నర్సింహారెడ్డి, నాయకులు శ్రీకాంత్ యాదవ్, కొండారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, దొబ్బలి ఆంజనేయులు, రంగయ్యగౌ డ్, సత్యం సాగర్, వెంకటేశ్, బాలరాజు, భా స్కర్‌రెడ్డి, శివనంద్,చాల్మరెడ్డి, యుగేందర్‌రెడ్డి, రాధాకృష్ణ, సయ్యద్ జక్కి పాల్గొన్నారు.

### ప్రతి కుటుంబానికి కేసీఆర్ బంధువయ్యారు

మూసాపేట, నవంబర్ 2 : నూతనంగా ఏర్పడిన తెలంగాణలో పేదరికి నిర్మూలన కోసం సంక్షేమ పథకాలను అమలు చేసి నేరుగా ప్రజలకే అందజేస్తూ ప్రతి కుటుంబానికి సీఎం కేసీఆర్ బంధువైయ్యారని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. గురువారం మూసాపేట మండలంలోని తుంకినీపూర్ గ్రామానికి చెందిన వివిధ పార్టీల వారు అన్నాసాగర్‌లో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే ఆల గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు నర్సింహ, శివకుమార్, హరినాథ్, సతీశ్, రాజు, చిన్న నాగన్న, సురేశ్, మహేశ్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ ఇంద్రయ్యసాగ య్య, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు లక్ష్మీనర్సింహయాదవ్, నాయకులు పాల్గొన్నారు.



దేవరకద్ర: ఎమ్మెల్యే ఆల సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న ప్రజలు

### ఆర్‌వోబీ వంతెన సమస్యను పరిష్కరిస్తా..!

మూసాపేట(దేవరకద్ర), నవంబర్ 2 : దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలోని ఆర్‌వోబీ వంతెన సమస్యలను పరిష్కరిస్తానని దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి హామీ ఇవ్వడంతో స్థానికులు, వ్యాపారస్థులు ధర్నా విరమించారు. దేవరకద్ర నియోజవకర్గం కేంద్రంలోని రైల్వే క్రాసింగ్ వద్ద ట్రాఫిక్ ఎక్కువగా ఉంటుందని, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని స్థానికుల వినతి మేరకు ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ప్రత్యేకించి సీఎం కేసీఆర్‌తో మాట్లాడి వంతెనను నిర్మించారు. కాగా వంతెన నిర్మించిన తర్వాత ప్రస్తుతం రైల్వే శాఖ వారు అక్కడున్న గేట్‌ను తొలగించారు. దీంతో స్థానికులకు రాకపోకలకు చాలా ఇబ్బందులు పడుతున్నారు. రైల్వే గేటును ఉంచాలని కోరిన సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోవడం లేదని గురువారం స్థానికులు, వ్యాపారస్తులు కలిసి ధర్నా చేపట్టారు. విషయం తెలిసి ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అక్కడికి వెళ్లి వారితో మాట్లాడి ఎన్నికల్లో గెలించిన వెంటనే రైల్వే గేట్ సమస్యను పరిష్కరిస్తానని ఎమ్మెల్యే ఆల హామీ ఇచ్చారు. దీంతో ఎమ్మెల్యే ఆలపై నమ్మకంతో వారంతా ధర్నాను విరమించారు.

# బీఆర్ఎస్‌తోనే సంక్షేమ పథకాల అమలు

- కారు గుర్తుకు ఓటెయ్యాలని ఇంటింటి ప్రచారం
- దేవరకద్ర ఎమ్మెల్యే ఆల సతీమణి మంజుల

భూత్పూర్, నవంబర్ 2 : తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ అమలులోకి వస్తేనే సంక్షేమ పథకాలు సజావుగా అమలవుతాయని ఆల మంజుల అన్నారు. గురువారం మున్సిపాలిటీలోని అమిస్తాపూర్ గ్రామంలోని 5, 7, 8వ వార్డుల్లో విస్తృతంగా ప్రచారం చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన కేసీఆర్ సీఎంగా ఉంటేనే రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని ఆమె పేర్కొన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా ఆల వెంకటేశ్వర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. అదేవిధంగా మండలంలోని వెల్కిచర్లలో ఎంపీపీ కదిరె శేఖర్‌రెడ్డి నూతనంగా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి, ఎమ్మెల్యేగా ఆల వెంకటేశ్వర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎమ్మెల్యేగా ఆల వెంకటేశ్వర్‌రెడ్డి గెలిస్తే గ్రామాలు మరింత అభివృద్ధి చెందుతాయన్నారు. కార్యకర్తలంతా ఎమ్మెల్యే గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్, ముడా డైరెక్టర్ సాయిలు, కోఆప్షన్లు అజీజ్, జాకీర్, మాజీ సర్పంచ్ నారాయణగౌడ్, నాయకులు అశోక్‌గౌడ్, చంద్రశేఖర్, రాము, సురేశ్, సలీం, రహమత్ , బాలస్వామి, గౌస్, సుదర్శన్‌గౌడ్, నాగయ్య, నర్సింహ, జక్కిరెడ్డి, ఊషన్న, యాదయ్య, పెద్దబీమయ్య పాల్గొన్నారు.

### సీఎం కేసీఆర్‌కు హ్యాట్రిక్ విజయం ఖాయం

కొత్తకోట, నవంబర్ 2 : తెలంగాణలో సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ విజయం సాధిస్తారని జెడ్పీ వైస్‌చైర్మన్ వామన్ గౌడ్ అన్నారు. గురువారం మండలంలోని సత్యహళ్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టో అంశాలపై గడపగడపకు ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద మహిళలకు ప్రతి నెల సౌభాగ్య లక్ష్మి కింద రూ.3వేలు, రేషన్‌కార్డు దారులకు బీమా సౌకర్యం, సన్న బియ్యం పంపిణీ, రూ.400లకే గ్యాస్ సిలిండర్, రైతులకు రైతుబంధు పెంపుతోపాటు అగ్రవర్ణపేదలకు 119 నియోజకవర్గాల్లో గురుకులాలు నెలకోల్పుతారన్నారు. కార్యక్రమంలో సీడీసీ చైర్మన్ చెన్నకేశవరెడ్డి, సర్పంచ్ వెంకట్రామ్ రెడ్డి, శ్రీనుజీ, రాందాస్, లావన్న పాల్గొన్నారు.

### గడపగడపకూ బీఆర్ఎస్ మ్యానిఫెస్టో

దేవరకద్రరూరల్(కౌకుంట్ల), నవంబర్ 2 : కౌకుంట్ల, చిన్న చింతకుంట మండల కేంద్రాలతోపాటు నెల్లికొండి, దమగ్నాపూర్, అల్లీపూర్, రాజోలి గ్రామాల్లో గురువారం కారు గుర్తుకు ఓటు వేసి ఆల వెంకటేశ్వర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ కార్యకర్తలతో కలిసి చింతకుంట మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోట రాము, అల్లీపూర్ సర్పంచ్ రఘువర్ధన్, నాయకులు డాక్టర్ సురేందర్‌రెడ్డి, రామకృష్ణ ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి దేవరకద్ర నియోజకవర్గాన్ని సాగునీటి కోసం నిర్మించిన కర్వెన ప్రాజెక్టు, చెక్‌డ్యాంలు, చింతకుంట వాగుపై నిర్మించిన వంతెన, ప్రతి గ్రామానికి బీటీరోడ్లు అలాగే సంక్షేమ పథకాలు గురించి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో ఆయా గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### అభివృద్ధిని చూసి ఆశీర్వదించాలి

మూసాపేట(అడ్డాకుల), నవంబర్ 2 : పదేళ్ల కాలంలో చేసిన అభివృద్ధిని, సంక్షేమ పథకాలను చూసి దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డిని ఆశీర్వదించాలని అడ్డాకుల బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు కోరారు. గురువారం అడ్డాకులలో ఇంటింటి ప్రచారంలో భాగంగా గ్రామంలోని పలు కాలనీల్లో ఇంటింటికి వెళ్లి కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ మద్దూరి జితేందర్‌రెడ్డి, రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు తిరుపతిరెడ్డి, ఎంపీటీసీల సంఘం మండలాధ్యక్షుడు రంగన్న గౌడ్, మండల కోఆప్షన్ సభ్యుడు ఖాజాగోరి, దానియేలు, జాంగిర్‌గోరి, రమేశ్ పాల్గొన్నారు.

### మదనాపురం మండలంలో..

మదనాపురం, నవంబర్ 2 : దేవరకద్ర నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని చూసి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆల వెంకటేశ్వర్ రెడ్డిని ఆశీర్వదించాలని సింగిల్‌విండో డైరెక్టర్ నాగేంద్రం అన్నారు. గురువారం మండలంలోని వివిధ గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగేంద్రం మాట్లాడుతూ మండలంలోని ఆయా గ్రామాలను అభివృద్ధి పథంలో నిలిపిన ఘనత ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డికే దక్కిందన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.



తిర్మలాయపల్లిలో ప్రచారం చేస్తున్న నాయకులు



వెల్కిచర్లలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే సతీమణి మంజుల



అడ్డాకులలో ప్రచారం చేస్తున్న నాయకులు



సత్యహళ్లిలో ప్రచారం చేస్తున్న జెడ్పీ వైస్‌చైర్మన్